సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
ఆదివారం 31 మార్చి 2024
పేజీలు : 9

## ఏప్రిల్ 2,3,4 తేదిల్లో పిఓ,ఏపీఓలకు పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియపై శిక్షణ

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి30)ఃఏప్రిల్ 2,3,4 తేదీలలో పిఓ,ఏపీఓ లకు పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియపై శిక్షణ ఇవ్వన్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. మిగతా 2లో



వెంచర్ వద్దకు వచ్చిపోయే వారిని పసిగట్టేందుకు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

# అక్రమ వెంచర్‌కు... అడ్డుకట్టేది.?

- ప్రభుత్వం భూమిలోంచి యథేచ్ఛగా దారి
- ఫామ్‌ల్యాండ్ పేరుతో జోరుగా రియల్ దందా
- కనకమామిడి రెవెన్యూలో రియల్టర్ల మాయాజాలం
- గజాల్లో అమ్మకాలు... గుంటల్లో రిజిస్ట్రేషన్లు
- మొద్దునిద్రలో సంబంధిత శాఖల అధికారులు.?
- స్థానికులు అభ్యంతరాలతో వెలుగులోకి ఘటన
- రియల్టర్ల ఆఫర్లకు అధికారులు తలొగ్గుతున్నారంటూ ఆరోపణలు
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామంటున్న స్థానికులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 30) : జీవో 111 ఎత్తేశామంటూ గత ప్రభుత్వం ప్రకటించినా... అందుకు ప్రత్యామ్నాయంగా తీసుకువచ్చిన జీవో 69 ఇంకా అమల్లోకి రాలేదు. దానికి సంబంధించిన మార్గదర్శకాలూ వెలువడలేదు. కాబట్టి 111 జీవో పరిధిలో వెంచర్లు, లేఔట్ల ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు అధికారులు ఇవ్వడం లేదనేది సుస్పష్టం. ఇవేమీ పట్టని కొందరు రియల్టర్లు తమ చేతివాటం ప్రదర్శిస్తూ యథేచ్ఛగా వెంచర్లు వేసేసుకుంటున్నారు. ఇలాంటి మిగతా 2లో



రోడ్డు నిర్మించిన దృశ్యం

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా...

- నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరోసారి బలపరుద్దాం
- ప్రజా ఆశీర్వాద యాత్రలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 30)ఃఒకసారి అవకాశం ఇవ్వండి చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి ఏంటో చూపిస్తానని భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్, సాల్వీడు, బండవెల్కిచర్ల గ్రామాలలో యాత్ర కొన సాగించారు. ఆయా గ్రామాలలో ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. మిగతా 2లో

## సీఎంను కలిసిన దుడ్డు ప్రణయ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 30) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సారథ్యంలోనే రాష్ట్రంలో అభి వృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తుందని ఎన్ఎస్‌యుఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు దుడ్డు ప్రణయ్ అన్నారు. సీఎంగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత దుడ్డు ప్రణయ్ మొదటిసారిగా శనివారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. మిగతా 2లో

## ఆధ్యాత్మిక చింతన అందరికీ అవసరం : మంత్రి డి శ్రీధర్ బాబు



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మార్చి 30): ఆధ్యాత్మిక చింతన అందరికీ అవసరమని రాష్ట్ర పౌరసరఫరాల, ఐటీ శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు సమీపంలో 108 అడుగుల పంచముఖ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు సమీపంలో లోక కళ్యాణం కోసం 108 అడుగుల పంచముఖ హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలోని 108 అడుగుల పంచముఖ హనుమాన్ విగ్రహము ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఇబ్రహీంపట్నం పెద్ద చెరువును పర్యాటక కేంద్రంగా అభివృాఎద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మిగతా 4లో

# అక్రమ వెంచర్‌కు... అడ్డుకట్టేది.?

తరహాలోనే కనకమామిడి రెవెన్యూ పరిధిలో ఎలిగెన్స్ పేరుతో వెంచర్‌కు ప్లాన్ చేసిన బడాబాబులు భారీగా భూ సేకరణ చేసి ఫామ్‌ల్యాండ్ పేరుతో వెంచర్ వేసేస్తున్నారు. గజాల్లో రేటు ఫిక్స్ చేసి గంటల్లో రిజిస్ట్రేషన్స్ చేసుకుంటూ... ఇవి వ్యవసాయ క్షేత్రాలంటూ అధికారులను బురిడీ కొట్టిస్తూ... వెడల్పైన రోడ్లు వేస్తూ... విలాసవంతమైన భవనాలు కట్టుకోవచ్చునని కొను గోలుదారులను ఆకర్శిస్తూ... వారినుంచి భారీగా ఖాజేస్తున్నారు.

**ప్రభుత్వ భూమిలోంచి దారి**

ఈ వెంచర్ వేయడమే అక్రమం అనుకుంటే... దానికి అప్రోచ్ రోడ్డుకోసం ఏకంగా ప్రభుత్వ భూమిని కబ్జాచేయడం విడ్డూరంగా ఉంది. సుమారు 70కి పైగా ఎకరాల్లో ఈ అక్రమ ఫామ్‌లాండ్ ప్లాటింగ్ ఏరియాకు అవసర మైన మెయిన్‌రోడ్డును కనకమామిడి రెవెన్యూ పరిధిలోని 510 సర్వేనెంబర్‌లో గల సుమారు రూ.50 కోట్ల కుపైగా విలువ చేసే మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని యథేచ్ఛగా కబ్జా చేసి వేసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొందరు అభ్యంతరం వ్యక్తం చేసి... ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారనే విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదంటూ స్థానికులు వాపోతున్నారు. ఓ సామాన్య రైతు తన వ్యవసాయ క్షేత్రంలో ఓ చిన్న పశువుల పాక కట్టుకుంటే... అనుమతి లేదంటూ తెల్లారేసరికి వాలిపోయే పంచాయతీ అధికారులకు రియల్టర్లు మాత్రం భూమి చుట్టూ ప్రీకాస్ట్ గోడలు ఏర్పాటు చేస్తూ... ఎంట్రెన్స్‌లో భారీ స్వాగత ద్వారం నిర్మిస్తూ... విలాసవంతమైన క్లబ్ హౌస్ నిర్మాణం చేపడుతుంటే... ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నిస్తున్నారు.

**సీసీ కెమెరాలతో నిఘా**

భారీస్థాయిలో జరుగుతున్న ఈ తతంగంపై ఒక్కొక్కరుగా స్పందిస్తున్న స్థానికులను, అధికారులను తమదైన శైలిలో మచ్చిక చేసుకుంటున్నారంట. తాము చేస్తున్న ఈ అక్రమ దందాను పరిశీలించేందుకు వస్తున్నదెవ్వరు అనే విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు రియల్టర్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పర్యవేక్షిస్తున్నారంట. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టడమే కాకుండా... ప్రభుత్వ భూమిని కాజేసే కుట్రలో అందర్నీ భాగస్వాములను చేయాలనే నిర్వహకులు ఆగడాలకు ఉన్నతాధికారులే చెక్ పెట్టాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



జోరుగా సాగుతున్న నిర్మాణాలు

## నోటీసులు జారీ చేశాం



కనకమామిడి రెవెన్యూ పరిధిలో 510 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి తమకు అనుకూలమైన దారిగా మలుచుకుంటున్నారనే విషయం మా దృష్టికి వచ్చింది. ఆ విషయంలో మేము శాఖా పరమైన చర్యలు తీసుకున్నాం. సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేశాం. భూమిని కూడా స్వాదీనం చేసుకున్నాం. ప్రభుత్వ భూమి ఎవ్వరు కబ్జా చేసినా ఉపేక్షించేది లేదు.

*– గౌతమ్ కుమార్, తహశీల్దార్, మొయినాబాద్.*

# సీఎంను కలిసిన దుద్దు ప్రణయ్

**మొదటిపేజీ తరువాయి...**

ఈ సందర్భంగా దుద్దు ప్రణయ్ మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరినీ తప్పక గుర్తింపు ఉంటుందని సీఎం హామీ ఇచ్చాం ^న్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ సాధించేలా కార్యకర్తలందరినీ సమ న్వయం చేసుకొని పనిచేస్తామని స్పష్టం చేశారు.

### ఈటల రాజేందర్‌తో మార్నింగ్ వాకర్స్ సమావేశంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శనివారం ఫతే నగర్ డివిజన్ లోని ఓల్డ్ ఎయిర్ పోర్ట్ రోడ్ లో మార్నింగ్ వాకర్స్ తో మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.

# నేడు షష్టమ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**శ్రీ శారద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో షష్టమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు**





బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 30): ఈనెల 31వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ శారద లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ షష్టమ వార్షికోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ గాయత్రీ నగర్ శ్రీ శారద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సన్నిధిలో లక్ష్మీనరసింహస్వామి షష్టమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతుందని దేవాలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శృంగేరి భారతి తీర్థ పురస్కార, గ్రహీత సనాతన ధర్మం నీటి కర్తవ్యం అని చెప్పిన బ్రహ్మశ్రీ బంగారయ్య శర్మ హాజరవుతారని దేవస్థాన అధ్యక్షుడు డి వెంకటేశ్వరరావు, కార్యనిర్వహణ అధికారి డాక్టర్ బి.ఎస్. రవికుమార్ ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డిలు ఒక ప్రకటనలో వారు తెలిపారు. అందులో భాగంగా ఏప్రిల్ ఒకటవ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శా చే శ్రీ శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు పురాణ ప్రవర భారతి తీర్థ పురస్కార గ్రహీత నృసింహ వైభోవం, ఆధునిక సమాజం అనే కార్యక్రమం పై ప్రవచనాలు ఉంటాయని వంటేరు నరసింహారెడ్డి పేర్కొన్నారు., 31వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు త్రైలోక్య ఆర్ట్స్ అసోసియేషన్ వారిచే శ్రీనివాస కళ్యాణం సాంస్కృతిక కార్యక్రమం ఒకటవ తేదీ సాయంత్రం 5 గంటలకు శ్రీ శ్రీ రామ కథ నృత్య కదంబం కూచిపూడి నృత్య కళాతపస్వి శ్రీ కోటి అనిల్ కుమార్ వారి బృందం నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు సభ్యులు కాలనీవాసులు భక్తులు విచ్చేసి కళ్యాణ మహోత్సవాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.

# పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలాజీనగర్ డివిజన్ లో స్వాన్ లేక్ అపార్ట్మెంట్ లో పరిచయ కార్యక్రమంలో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ సభ్యులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం చేపట్టిన పథకాలతో దేశం అభివృాఎద్ధి చెందిందని అన్నారు. అపార్ట్మెంట్ సభ్యులకు మద్దతు కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా...

**మొదటిపేజీ తరువాయి...** ఆయా గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలను అడిగి తెలు సుకున్నారు. అనంతరం బీజేపీకి ఓటేయడం అంటే దేశాభివృద్ధికి ఓటేయడం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఓటేయడం ద్వారా బలమైన భారతదేశ నిర్మాణంలో పాలు పంచుకోవచ్చని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీని ఓడించేందుకు అనేక కుట్రలు జరుగుతున్న వాటన్నింటిని తలదన్ని గెలవబోయేది భారతీయ జనతా పార్టీ అని వ్యక్తం చేశారు. జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో స్థానికుడిగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షుడు మాధవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు సురేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మహిపాల్, జిల్లా గిరిజన మోర్చా నాయకులు జానకిరామ్ చౌహన్, జిల్లా నాయకులు మల్లేష్ పటేల్, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 2,3,4 తేదిల్లో పిఓ,ఏపీఓలకు పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియపై శిక్షణ

**మొదటిపేజీ తరువాయి...** పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని చేపట్టాల్సిన అంశాలపై జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హైదరాబాదు నుండి శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం, ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్ ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులతో తో పాటు ఇతర అధికారులకు శిక్షణ ఇవ్వడంపై సీఇఓ పలు సూచనలు సలహాలు అందించారు. సీఈఓ తోపాటు అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్, జాయింట్ సీఈవో సర్ఫరాజ్ అహ్మద్ లు ఉన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులతో మాట్లాడుతూ...

సాధారణ పార్లమెంటరీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొదటి ర్యాండమైజేషన్ ద్వారా మొదటి దఫా శిక్షణకు 1257 మంది పిఓలు, 1257 మంది ఏపీవోలు, 2515 మంది ఓపిఓలను ఎంపిక చేయడం జరిగిందని తెలుపుతూ ఇందులో మొదటి విడతగా 1257 మంది పిఓ లు, 1257 మంది ఏపీఓ లకు ఏప్రిల్ 2, 3, 4 తేదీలలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వివరాలను ఏప్రిల్ 1 లోగా ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు చర్యలు చేపట్టాలనిసూచించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, తాండూర్ , వికారాబాద్ ఆర్డీవోలు శ్రీనివాసరావు, వాసు చంద్ర, డిఈఓ రేణుకా దేవి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అందేలా శ్రీరాములు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్30):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో శనివారం జరిగిన బీజేవైఎం యువ నాయకులు బోడ హరికృష్ణ నేత నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మహేశ్వరం బిజెపి ఇన్చార్జి అందేలా శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గౌర మురళి, రంగారెడ్డి జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ శాంత్ కుమార్, బిజెపి,బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచానికే అన్నం పెట్టే దేశంగా భారత్ అభివృద్ధీ

● మన జాతి ఔన్నత్యానికి నిదర్శనం వ్యవసాయం

● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



షామిర్ పేట,మేజర్ న్యూస్(మార్చి,30):ప్రపంచ దేశాలకు అన్నంపెట్టే దేశంగా భారత్ అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. మేడ్చల్ జిల్లా, శామీర్ పేట మండలం జినోమ్ వాలీ, కొల్తూరు ఏటీజీసీ బయోటెక్ అగ్రి ఇన్నోవేషన్ స్క్వేర్ లో ఏటీజీసీ బయోటెక్( బ్లాక్ సి), ప్రొఫెసర్ అర్జుల రామచంద్రారెడ్డి ఏటీజీసీ బయో ఫౌండేషన్ నిర్మాణం కోసం మంత్రి శనివారం ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఏటీజీసీ బయోటెక్ గైడెడ్ టూర్ సౌకర్యాలు – రీసెర్చ్ ల్యాబ్ లు, ప్రొడక్షన్ యూనిట్లను, ఇన్నోవేషన్ సెంటర్లను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ..

అత్యధిక జనాభా గల భారత్ ప్రపంచంలోని అనేక సంపన్న దేశాలకు అన్నపూర్ణగా విరాజిల్లుతుందన్నారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా టైంలో లాక్ డౌన్‌తో అన్ని పనులు అగినా.. వ్యవసాయం మాత్రం ఆగలేదన్నారు. మన జాతి ఔన్నత్యానికి నిదర్శనం వ్యవసాయం అని మంత్రి అన్నారు. వ్యవసాయానికి ఎటువంటి కీడులేని, హాని లేని మందులను తయారు చేస్తున్న ఏటీజీసీ సంస్థ సేవలను తుమ్మల ప్రశంసించారు. మట్టితోనే మనకు వ్యవసాయం నేర్పిన ఘనుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత వెంకట్ రెడ్డి అని కొనియాడారు. 40 ఏళ్లుగా తాను కూడా వ్యవసాయం చేస్తున్నానని, నీను చేసే వ్యవసాయంలో ఎలాంటి యూరియా వేయనని చెప్పా రు. ఏటీజీసీ అధినేత ప్రొఫెసర్ అర్జుల రామచంద్రారెడ్డి, ఏటీజీసీ బయోటెక్ సీఈఓ వీబీ.రెడ్డిలు వ్యవసాయంలో వస్తున్న ఆధునిక మార్పులు, క్రిమి సంహారక మందుల వాడకం వల్ల వాతావరణ మార్పులు, పర్యావరణ విధ్వంసం లాంటివి ఆపేందుకు ఫౌండేషన్ చేయబోతున్న ఆవిష్కరణలపై వివరించారు. పురుగుల మందులు వాడకుండానే పురుగుల సంహారాన్ని చేసి రైతులకు మేలు చేయవచ్చు న్నారు. దీని ద్వారా రైతులు మంచి దిగుబడులు సాధిస్తారన్నారు. భారతదేశం లోనే తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తున్నామన్నారు. ప్రభుత్వ సహకారం ఉంటే రైతులకు మంచి నాణ్యమైన ఎరువులు అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీజీసీ బయోటెక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్‌లో 11 సంవత్సరాల బాలున్ని కిడ్నాప్ చేసి హత్య చేసిన నిందితునికి జీవిత ఖైదు

● జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

● నిందితునికి త్వరగా శిక్షపడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి30):కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 సంవత్సరాల బాలున్ని కిడ్నాప్ చేసి హత్య చేసిన నిందితునికి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపాల్ – సెషన్ జడ్జ్ వికారాబాద్ కోర్ట్ జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు.ఎస్పీ కోటిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... 2022 సంవత్సరం అక్టోబర్ 29వ తేదిన కొడంగల్ లోని మిట్లిబౌలికి చెందిన ఫిరోజ్ ఖాన్ అనే వ్యక్తి తన తమ్ముని కొడుకు రాజా ఖాన్(11) కనబడటం లేదని,ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రాజా ఖాన్ ను తీసుకోని పోవచ్చు అని కొడంగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి కొడంగల్ ఎస్ఐ ఎ.రవిగౌడ్ కేసు నమోదు చేశారు.ఇట్టి కేసును అప్పటి కొడంగల్ సీఐ శంకర్ దర్యాప్తు చేయగా రాజాఖాన్‌ను కొడంగల్‌లోని మిట్టిబౌలికి చెందిన సపాయి అజయ్ కేసులో కిడ్నాప్ చేసి, చంపి సూట్ కేస్ లో పెట్టి ముళ్ల పొదలల్లో పడేయడం జరిగిందని ధర్యాప్తులో తెలింది..ఇట్టి కేసు యొక్క క్రైమ్ సీన్ ను జిల్లా ఎస్పీ కోటి రెడ్డి,పరిగి డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి మరియు పోలీస్ అధికారులతో కలసి పరిశీలించి,ఎట్టి పరిస్థితులలో నిందితుడు తప్పించుకోకుండా ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా పోలీస్ అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చి దర్యాప్తు చేయించడం జరిగింది.దర్యాప్తు అనంతరం ఇట్టి కేసుకు సంబందించిన వివరాలను పోలీస్ అధికారులు మేజిస్ట్రేట్ సమర్పించగా వాదోపావదనలు విన్న తర్వాత డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ – సెషన్ జడ్జ్ కే. సుదర్శన్ శనివారం నిందితుడు అజయ్‌కి జీవిత ఖైదు విధించడం జరిగింది.ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా పి.పి లు నారాయణ గౌడ్, రవి కుమార్, అప్పటి కొడంగల్ ఎస్ఐ రవి,సీఐ శంకర్ గారు,ప్రస్తుత కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ప్రస్తుత కొడంగల్ ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి,కోర్ట్ లైజానింగ్ అధికారి వీరన్న, కోర్ట్ డ్యూటీ అధికారులు శేఖర్, సురేష్ గౌడ్ పని చేయడం జరిగిందని తెలిపారు.ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడేవిధంగా పని చేసిన అధికారులందరికి జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేరుపేరునా అభినందనలు తెలిపారు.



# మృతుల కుటుంబాలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

వికారాబాద్ డెస్క్,మేజర్‌న్యూస్(మార్చి30):

మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామంలో బేగరి రమేష్ అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందాడు.అదే విధంగా పట్లూర్ తండాలో మెగానాథ్ క్యాన్సర్‌తో బాధపడుతు మృతిచెందారు. ఇట్టి విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకుని ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి వారి అంత్యక్రియలకు ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున 10 వేలు పంపగా స్థానిక ఎంపీటీసీ స్వప్న సురేశ్, మాజీ సర్పంచ్ సురేశ్ గ్రామస్తులతో కలిసి మృతుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో మోహన్, సుఖేందర్, లాలు, రాజు, నిరంజన్, శ్రీకాంత్, దిలీప్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట

● స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 30) : శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వచ్చేసి ప్రత్యేక పూజలు నిర్మించారు.మల్లారెడ్డి మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొనడం, పూజలు నిర్వహించడం అదృష్టం అన్నారు. ప్రజలందరికీ ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు, నోముల శ్రీనివాస్ రెడ్డి,ఎద్దు నాగేష్, రామచంద్ర రావు, భరత్ సింగ్, రాజు యాదవ్, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 30): దౌల్తాబాద్ మండల కేంద్రంలో కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటుచేసుకున్నది. మండల కేంద్రానికి చెందిన యాదగిరి (27) ఆత్మహత్య చేసుకున్నాడని సమాచారం తెలుసుకున్న ఎస్సై శ్రీశైలం యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్ట్ నిమిత్తం మృతదేహన్ని తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 30): అనుమానపద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటక రాష్ట్రం చీంచోలి తాలూకా చిన్న లింగంపల్లి గ్రామం గ్రామానికి చెందిన డప్పు దశరథ్ (45) గత ఆరు నెలల క్రితం తాండూరు మండలం కర న్ కో ట్ గ్రామంలోబంధువుల ఇంటికి వచ్చి కూలీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. శనివారం కరన్‌కోట్ గ్రామానికి చెందిన నర్సాగౌడ్ పొలంలో ఉన్న కట్టెల ట్రాక్టర్ పక్కల విగత జీవిగా దశరథ్ కనిపించారు. స్థానికులు వెంటనే కర న్ కోట్ పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి కుడి చేతికి ఎడమ పాదాల వద్ద గాయాలు ఉన్నట్లు గుర్తించారు. మృతుడి భార్య మనోజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పేర్కొన్నారు. తన భర్త మృతి పై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 30): గుర్తు తెలియని శవం లభ్యమైన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బెల్కటూర్ గ్రామ చివర్ల ఒక పొలం దగ్గర గుర్తు తెలియని శవం లబ్యమైందని సుమారు మృతుని వయస్సు (50 నుండి 55)లో ఉంటుందని గుర్తించారు.దుస్తులు తెలుపు రంగుషార్ట్, ఎరుపు రంగు బనియన్, నల్ల ప్యాంటుధరించి ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. శవాన్ని తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. పొలం యజమానైనా నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఎవరికైనా మృతుడి ఆచూకీ తెలిసి ఉంటే 8712670052, 872670051 ఫోన్ చేయాలని తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ చెక్కు అందజేత



ఎల్‌వోసీ చెక్కును అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 30): కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన రుబీనాబేగం గత 5 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధిత కుటుంబానికి అండగా శనివారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి రూ.3లక్షల 10వేల ఎల్‌వోసీ చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమి టీ అధ్యక్షుడు టి.భీమయ్య, జీ.కృష్ణ, బీ.మదన్, కే.అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.

# పదవీ విరమణ ఉద్యోగానికే వయసుకు కాదు...





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 30 )ప్రభుత్వ అధికారుల కు పదవి విరమణ ఉద్యోగానికి తప్ప వయసుకు కాదని.తమ విధులను నిర్వర్తించే కాలంలో ప్రజలతో మంచి సత్సంబంధాలను ఏర్పరచుకొని ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరువ చేస్తారో అలాంటి అధికారులను ప్రజలెప్పుడు గుర్తు చేసుకుంటూ ఎప్పటికీ మర్చిపోరని పలువురు మండల పరిషత్ అభివృాఎద్ధి అధికారులు అన్నారు. శనివారం ఆమనగల్లు మండల పరిషత్ అభివృాఎద్ధి అధికారి మహమ్మద్ ఫా రూక్ హుస్సేన్ పదవి విరమణ సందర్భంగా పట్టణంలోని కళ్యాణి గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పలు శాఖల అధికారులు, ఆమనగల్లు మండల పరిషత్ సిబ్బంది హాజరై ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్ దంపతుల ను పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎంపీడీవోగా సేవలు అందించిన ఫారూఖ్ హుస్సేన్ ప్రజా ప్రతినిధులు, ప్రజలందరి ఆదర ఆభిమానాలను చురగున్నారన్నారు. ఉద్యోగికి బదిలీలుపదవి విరమణలు సహజమని కేవలం వయసుకే పదవి విరమణ ఉంటుందని సేవకు కాదని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగికి పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు చేసిన సేవలను గుర్తుంచుకొని ఎప్పటికీ ఆదరిస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసికట్టుగా పనిచేస్తేనే ఆ మండలం గ్రామం అభివృాఎద్ధి చెందుతుందన్నారు. ఇంకా పలు శాఖలకు చెందిన అధికారులు ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మేడిగడ్డ .మాజీసర్పంచ్ అంబర్ సింగ్. రామునుంతల .మాజీ సర్పంచ్ సోనా శ్రీను నాయక్. పూల మాలలు శాలువాలతో సత్కరించారు కార్యక్రమంలో . ఆమనగల్లు



తాసిల్దార్ లలిత.కల్వకుర్తి, తలకొండపల్లి, కడ్తాల్, మాడుగుల, చేవెళ్ల, నందిగామ, వంగూర్, కేశంపేట, జడ్చర్ల, బాలనగర్ మండలాల ఎంపీడీవోలు వెంకట్రాములు, శ్రీకాంత్, సుజాత, సరస్వతి, హేమ బిందు, సుమతి, విజయభాస్కర్, రవిచందర్రెడ్డి, బాల్రెడ్డి, శరత్ చంద్రబాబు, విశ్రాంత ఎంపీడీవో విశ్వనాథం, ఏఈ కృాఎష్ణయ్య, ఎంఈఓ సర్దార్, సూపరిండెంట్ రమేష్ నాయక్, గణపతి, పంచాయతీ కార్యదర్శుల నాలుగో తరగతి ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతన అందరికీ అవసరం



**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు మంత్రివర్యుల దృాఎష్టికి ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు విషయాన్ని తీసుకెళ్లి నగరంలోని ట్యాంక్ బండ్ లాగా సుందరీకరణ చేస్తామని అన్నారు. ఉప్పరిగూడ తో పాటు పలు గ్రామాల ప్రజలు సాగర్ రహదారి మలువు వద్ద వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు కావున త్వరలో నిధులు కేటాయించి అండర్ పాస్ నిర్మాణం పనులు చేపడుతామని అన్నారు. దేవాలయం ప్రాంగణం సమీపంలో నూతన దేవాలయం నిర్మాణం చేసే సమయంలో ఎలాంటి అడ్డంకులు రాకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పీఠాధిపతి శంకరాచార్యులకు పాదాభివందనాలు చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డీ రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కట్ట చివరి భాగంలో 108 అడుగుల పంచముఖ హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేయడం శుభ సూచకం అన్నారు. గత 2 సంవత్సరాల క్రితం హనుమాన్ అనుగ్రహం వల్లనే ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు నిండుకుండలా కలకల లాతుందన్నరు. నియోజకవర్గంలో హనుమాన్ ఆజ్ఞతో భవిష్యత్తులో వర్షాలు విరివిగా కురిసి సిరి సంపదలతో సస్యశ్యామలం కావాలని భగవంతుడిని వేడుకున్నారు. పంచముఖ హనుమాన్ విగ్రహం ప్రతిష్ట కోసం 5లక్షల రూపాయలు విరాళంగా అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి శంకరాచార్యులు, రాష్ట్ర ఆర్ అండ్ బి చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, ఫైనాన్స్ కమిటీ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి, జడ్పిటిసి మహిపాల్, ఉప్పరిగూడ పిఎసిఎస్ చైర్మన్ పాండు రంగారెడ్డి, ఈసీ శేఖర్ గౌడ్ మామ, వీరేందర్ గౌడ్, చిలుక మధుసూదన్ రెడ్డి, సదా వెంకట్ రెడ్డి, హరివర అఖండ క్షేత్ర సమితి సభ్యులు, వీర పట్నం అఖండ ట్రస్ట్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవము





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 30) : శ్రీదేవి భూదేవి సమేతంగా వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో బాగాంగా శనివారం తెల్లవారుజామున శ్రీవేంకటేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పరదిలోని దేవునిపడకల్ గ్రామంలో వెలసిన శ్రీవేంకటేశ్వర స్వామి రథోత్సవము వేదపండితుల మంత్రోచ్ఛారణాలతో భక్తులు స్వామి వారి నామ స్మరణచేస్తు రథాన్ని కళ్యాణ మండపంవరకు తీసుకెళ్ళారు. రథ మహోత్సవాన్ని తిలకించడానికి చుట్టు ప్రక్కల గ్రామాలతోపాటు, హైదరబాద్ నగరం నుండి భుక్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామి రథ మహోత్సవాన్ని తిలకించి తన మొక్కు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం మాట్లాడుతూ నేడు మధ్యాహ్నం నిర్వహించే అంతరాష్ట్ర బండలాగుడు పోటీలు నిర్వహించన్నుట్లు అయన తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక నుండి వచ్చిన ఎద్దులు పోటీలలో పాల్గొంటాయని ఆయన తెలియజేశారు. పోటీలలో గెలుపొందిన ఎద్దులకు బహుమతులు, తగిన పారితోషికంతో పాటు ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని శ్రీశైలం తెలిపారు. మొదటి, రెండవ స్థానంలో గెలుపొందిన ఎద్దులకు శతాబ్ది టౌన్‌షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్‌రెడ్డి బహుమతులు అందజేయగా, తృతీయ బహుమతి డోకూరి ప్రభాకర్‌రెడ్డి, నాలుగవ బహుమతి ఎస్ఆర్ డెవలపర్ షాద్‌నగర్, ఐదవ బహుమతి సంజీవరెడ్డి షాద్‌నగర్, ఆరవ బహుమతి యాదయ్య లింగరావుపల్లి, ప్రోత్సాహక బహుమతి కాసు శ్రీనివాస్‌రెడ్డి అందజేయడం జరుగుతుందని శ్రీశైలం తెలియజేశారు. అనంతరం తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బందికి ఆలయ కమిటి ఆధ్వర్యంలో స్వామివారి కండువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలేవి

**- యథేచ్ఛగా రోడ్డును కబ్జా చేసిన పట్టించుకోరా**

**- టౌన్ ప్లానింగ్ అధికారులకు ఇలాంటి నిర్మాణాలు కనిపించవా**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్30):సామాన్యులు గజం జాగా కబ్జా చేస్తే వారిపై కఠిన చర్యలు చేపట్టే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు బడా బిల్డింగ్ లపై చర్యలు చేపట్టారా అని ప్రశ్నిస్తున్నారు జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ ప్రజలు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 18 వ వార్డులో ఓ ప్రైవేట్ కంపెనీకి చెందిన వ్యక్తి తన కంపెనీ కోసం ఏకంగా నాలుగు అంతస్తుల భవన నిర్మాణం చేపట్టారు.దీనికిగాను మున్సిపల్ అధికారుల అనుమతులకు విరుద్ధంగా భవనం నిర్మించి రోడ్డును సైతం కబ్జా చేశారు.ఇలాంటి నిర్మాణాలపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఒక సామాన్యుడు ఇంటి నిర్మాణం కోసం గజం జాగా కబ్జా చేస్తే చర్యలు చేపట్టే మున్సిపల్ అధికారులు,బడా కంపెనీలకు చెందిన వ్యక్తులు బడా భవనాల నిర్మాణం చేపట్టి రోడ్డును సైతం కబ్జా చేస్తుంటే వాటిపై చర్యలు చేపట్టకపోవడం పై అంతర్యం ఏమిటంటున్నారు.వీటికి తోడు అందులో నివసిస్తున్న వ్యక్తులు చెత్తాచెదారం రోడ్డుపై వేయడం వల్ల స్థానికులకు ఇబ్బందికరంగా మారిందంటున్నారు.ఇలాంటి నిర్మాణాలపై మున్సిపల్ అధికారుల హస్తం ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అధికారులు ఇలాంటి నిర్మాణాలపై చర్యలు తీసుకొని స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు శ్రీరామ కాలనీ ప్రజలు.

# హనుమాన్ విగ్రహ భూమి పూజ క్షేత్రంలో పాల్గొన్న అందెల శ్రీరాములు



## అఖండ క్షేత్రంలో ఆంజనేయుడు

## వీరపట్నంలో 108 అడుగుల విగ్రహం శంకుస్థాపనలో శ్రీరాములు

బాలాపూర్ మేజర్ న్యూస్ ( మార్చి 30): వీరపట్నంలో 108 అడుగుల పంచముఖి ఆంజనేయ స్వామి విగ్రహ భూమి పూజ దైవకార్యంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లావీరపట్నం చెరువుగట్టున హరివర అఖండ క్షేత్రంలో ఏర్పాటు కానున్న 108 అడుగుల హనుమాన్ విగ్రహ భూమి పూజాక్రతువులో పాల్గొన అందెల గోమాత సేవ చేసి ఆలయ వేద పండితులతో ఆశీర్వాదం పొందారు .ఈకార్యక్రమంలో బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, జైయేందర్ రెడ్డి, సహా ఆలయ కమిటీ నిర్వాహకులు సభ్యులు,భక్తులు కాలనీవాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు ఇన్చార్జ్ ఎంపీడీవోగా శ్రీకాంత్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 30 )ఆమనగల్లు ఇన్చార్జ్ ఎంపీడీవో గా శ్రీకాంత్ బాధ్యతలు తీసుకున్నారు. ఆమనగల్లు ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్ పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆయన స్థానంలో తలకొండపల్లి ఎంపీడీవో గా పని చేస్తున్న శ్రీకాంత్ ఆమనగల్లు ఇన్చార్జ్ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు.

# అర్బన్ రెసిడెన్షియల్లో నెలకొన్న దౌర్భాగ్య పరిస్థితులపైన డీఈవో సమాధానం చెప్పాలి

### పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై.గీత, సిఆర్‌పిఎఫ్ జిల్లా అధ్యక్షులు శివరాజ్



మొమిన్‌పేట్ అర్బన్ రెసిడెన్షియల్ హాస్టల్‌లో సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం.

వికారాబాద్ డెస్క్,మేజర్‌న్యూస్(మార్చి30)ః మోమిన్‌పేట్ అర్బన్ రెసిడెన్షియల్లో నెలకొన్న దౌర్భాగ్య పరిస్థితుల పైన డీఈవో సమాధానం చెప్పాలని పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై.గీత,సిఆర్‌పిఎఫ్ జిల్లా అధ్యక్షులు శివరాజ్‌లు డిమాండ్ చేశారు.శనివారం మోమిన్ పేట మండల కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు అందరి సమక్షంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టువంటి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఒక్క మరుగుదొడ్డి కూడా లేకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. గతసంవత్సరం మరియు ఈ విద్య సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా మెనూ కాస్మోటిక్ చార్జీలు ఇవ్వలేదని, అధికారులు ప్రభుత్వంనుండి నిధులు వచ్చిన విద్యార్థులకు అందడం లేదన్నారు. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి 30 మంది విద్యార్థులకు 17 మంది మాత్రమే హాస్టల్లో ఉన్నారని కనీసం క్లాసులో బ్లాక్‌బోర్డ్ కు నోచుకోని స్థితిలో ఉందన్నారు. స్నానం గదులు మరుగుదొడ్లు 1 కూడా లేదు బయట స్నానాలు పొలాల్లోకి మరుగుదొడ్లు 1 కూడా లేదు బయట స్నానాలు పొలాల్లోకివిసర్జనకు పోతున్నారన్నారు. పరిస్థితి క్లాస్ లో బోధన లేకుండా పిల్లలతోటి పుస్తకం ఇచ్చి చదువుకోమని చెప్పడమే ఇక్కడ బోధన ఇంటి వద్ద కటిక పేదరిక పరిస్థితులు సహకరించక హాస్టల్లో తల్లిదండ్రుల విద్యార్థులను చేర్పిస్తే ఇక్కడ విద్యార్థులు శిక్షిస్తున్న బాల నేరస్తుల్లాగా జీవనం కొనసాగిస్తున్నారన్నారు. జిల్లా విద్యాధికారి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల నుండి వచ్చే ముడుపులు తీసుకొని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు పరిమితమై పనిచేయడం తప్ప ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడంలోకీలకంగా డీఈఓ నిర్లక్ష్యం ఉందని డీఈఓ మోమిన్ పేట అర్బన్ రెసిడెన్షియల్ హాస్టల్లో ఒకరోజు బస చేయాలని అప్పుడు హాస్టల్ పరిస్థితి డీఈవో కి అర్థమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ డిస్టిక్ మెంబర్ మాణిక్యం,నాయకులు శివకుమార్,ఎంవిఎఫ్ మండల కోఆర్డినేటర్ యాదయ్య ఉన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకోవడం అందరి బాధ్యత

### కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్‌కుమార్




ఓటు హక్కుపై అవగాహన కోసం 5కే రన్ నిర్వహిస్తున్న అధికారులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 30): ఓటరుగా నమోదైన ప్రతీ ఒక్కరూ తప్పని సరిగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్‌కుమార్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే ఓటు విలువ ఉంటుందన్నారు. శనివారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పోస్టాఫీస్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులు, అధికారులు, యువకులతో కలిసి ఓటు ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తూ 5కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకొని ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు వేసి ప్రజలకు సేవ చేసే నాయకుడిని ఎన్నుకున్నప్పుడే మంచి పరిపాలన అందుతుందన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల నాయకులు ఒత్తిడి, ప్రలోభాలకు గురి చేస్తారని వాటికి ప్రలోభ పడకూడదన్నారు. దేశ ఆర్థిక, సామాజిక రాజకీయాల్లో ఓటు హక్కు ఎంతో విలువైందని తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపునకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాలల యాజమాన్యాలు 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటు విలువ గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎన్నికల సంఘం ఓటరు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కు ఓ ఆయుధమని, ఓటును అమ్ముకోకుండా ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటును పారదర్శకంగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై భరత్‌కుమార్‌రెడ్డి, డిప్యూటి తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఆర్ఐలు శృతి, రాఘవేందర్, ఎంఈవో రాంరెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారు ఆభరణాలపై కోటికి పైగా నికర లాభం

- రైతులకు ఐదు కోట్ల రుణాలు అందించాం
- ఎల్మ కన్య సొసైటీ చైర్మన్ రవీందర్ గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 30)ః ఎల్మ కన్య సొసైటీ బంగారు ఆభరణాలపై కోటి నికర లాభం పై కొనసాగుతుందని ఎల్మ కన్య సొసైటీ చైర్మన్ రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం పిఎసిఎస్సి సర్వ సభ సమావేశం సిఓశ్రీనివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్మ కన్య సొసైటీ చైర్మన్ రవీందర్ గౌడ్ అధ్యక్షతనలో నిర్వహించి గత మూడు నెలల నుండి వివిధ రుణాలపై శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ... వచ్చే ఖరీఫ్ సీజన్ కు రైతులకు రుణాలు అందిస్తామని పేర్కొన్నారు. రైతులకు దీర్ఘకాలిక స్వల్ప కాళికా రుణాలు ఐదు కోట్లకు పైగా రుణాలు అందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని మా సొసైటీ లాభాల బాటలో కొనసాగుతుందని పేర్కొన్నారు. 16 కోట్ల 90 లక్షల రూపాయలు బంగారం పై రుణం అందించడం జరిగిందన్నారు. దీర్ఘకాలిక రుణాలు ఐదు కోట్ల 32 లక్షల రూపాయలు అందించడం జరిగిందన్నారు. స్వల్ప కాళికా రుణాలు రెండు కోట్ల 50 లక్షల అందించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి అలియాస్ ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్లు వెంకట్రాంరెడ్డి, అమూర్తయ్య గౌడ్, సురేందర్ రెడ్డి, రాఘువేందర్,పార్వతమ్మ పెండ నరసింహులు, సిద్దయ్యస్వామి, అనంతమ్మ, ఫన్నీ బాయ్ సీఈవో శ్రీనివాస్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచు బిడ్డలకు అండగా ఉంటాం

### మాజీ సర్పంచ్ శాంతి తులసి రామ్



వివాహ కానుక అందిస్తున్న మాజీ సర్పంచ్ శాంతి తులసి రామ్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 30)ఃపేదింటి ఆడపడుచు బిడ్డలకు అండగా ఉంటామని మాజీ సర్పంచ్ శాంతి తులసి రామ్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని పటేల్ చెరువు తండా గ్రామపంచాయతీలోని పొట్టి గడ్డ తండాలో విస్లావత్ తులసి బాయ్, హరి చందర్ కుమార్తె నికిత వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్ శాంతి తులసి రామ్ ఒక క్వింటాల్ సోనా బియ్యం, 15 కేజీల మంచి నూనె ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఆడపడుచు బిడ్డ వివాహానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు గణేష్, సంతోష్, గ్రామస్తులు లక్ష్మీ రాము నాయక్, గాంగ్య నాయక్, సేవ్య నాయక్, శ్రీను నాయక్, కిషన్ నాయక్, మాణిక్ పవార్, తావూరియా నాయక్, గోపాల్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన బెల్కటూర్ గ్రామస్తులు



వినతి పత్రం అందజేస్తున్న బెల్కటూర్ గ్రామస్తులు

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 30)ః తెలంగాణ రాష్ట్రం శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్కటూరు అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీవాసులు శాలువా పూలమాలతో సన్మానం చేశారు. వారి యొక్క కాలనీ ప్రజల సమస్యల గురించి తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌కి ఎస్సీలకు సంబంధించిన కొన్ని సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందించారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందిస్తూ లోకసభ ఎలక్షన్ తర్వాత బెల్కటూరు గ్రామాన్ని సందర్శించి తప్పకుండ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్కటూరు గ్రామ అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీవాసులు పల్లె నర్సిములు, జె వెంకటేష్, నల్లలొల్ల చంద్రప్ప మామిడిగల్ల జగ్గప్ప బ్యాగరి, మాల పకీరప్ప, మామిడిగళ్ళ శ్రీనివాస్, గున్నమొల్ల నర్సప్ప, పెద్దలు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సి – సెక్షన్ డెలివరీలు నియంత్రించాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా: రఘు నాథ స్వామి



రికార్డులను తనిఖీ చేస్తున్న దృశ్యం.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 29)ః సి-సెక్షన్ డెలివరీలు నియంత్రించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు అలాగే, జిల్లా కలెక్టర్ సూచనలకు కట్టుబడి శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి. రఘునాథ స్వామి, డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా: నారాయణ రావు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్: గీతా ప్రసాద్, డాక్టర్: సంధ్యారాణిలతో కలిసి నాచారంలోని బాపూజీ మెటర్నిటీ అండ్ నర్సింగ్ హోమ్ ను ఆకస్మిక తనిఖీ చేసి, సి-సెక్షన్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ... వీలైనంత వరకు సిజేరియన్ డెలివరీలు తగ్గించి సాధారణ కాన్పులు చేయాలని వైద్యులకు, ఆసుపత్రి యాజమాన్యాలకు ఆదేశించారు.

# తాండూరులో రూ.9.39 లక్షలు స్వాధీనం

★ డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి వెల్లడి




వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి బాలకృష్ణరెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 30)ః వాహనాల తనిఖీల్లో బాగంగా తాండూరు పట్టణములో శనివారం రూ. 9.39 పట్టుబడ్డట్లు డీఎస్పి బాలకృష్ణరెడ్డి తెలిపారు. తాండూరు పోలీస్ స్టేషన్ ముందు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మల్ రెడ్డిపల్లి గ్రామానికి చెందిన జెట్టురు బస్వరాజు (55) ఎలాంటి అనుమతులు లేకుండా రూ. 9.39 లక్షలు గుర్తించినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నగదును తరలిస్తుండడంతో వాటిని సీజ్ చేసి, నగదును జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ట్రెజరీకి పంపించినట్లు డిఎస్పి తెలిపారు. రూ.50 వేలు నగదు దాటితే ఆధారాలు తప్పనిసరి అని మరియు ముఖ్యమైన వస్తువులు తీసుకెళుతున్నా వాటికి ఆధారాలు ఉండాలన్నారు. ఆధారాలు లేనిచో సీజ్ చేయబడుతుందని తెలిపారు. ఈ తనిఖీల్లో సంతోష్ కుమార్ ఇన్స్పెక్టర్ తాండూర్, పోలీస్ సిబ్బంది ఉన్నట్లు తెలిపారు.

# సి.ఎం రేవంత్‌రెడ్డి సోదరుడికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడి సత్కారం





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 30):తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి గతకొన్నిరోజుల కిందట అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం కోలుకున్నారు. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి శనివారం మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డితో కలిసి సి.ఎం సోదరుడు తిరుపతిరెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి అస్వస్తతనుండి కోలుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువాలతో సత్కరించినట్లు తెలిపారు. అనంతరం లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు పార్టీఅధిష్టాన మార్గదర్శకాల మేరకు కాంగ్రెస్ శ్రేణులంతా చేయాల్సిన కృషి, అనుసరించాల్సిన విధానాలపై భట్టు కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి సోదరుడితో చర్చించినట్లు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఓంప్రకాష్‌రెడ్డి తెలిపారు.

# అభ్యుదయనగర్ కాలనీలో నరేందర్‌బాబు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 30) : ప్రజలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగించుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని కాంగ్రెస్ నేత నాగుల నరేందర్, సామాజికవేత్త నరేందర్‌బాబులు అన్నారు. శనివారం అభ్యుదయనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ప్రముఖ పర్యావరణ, సామాజికవేత్త నరేందర్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారు. సన్‌సిటీ షాలిని ఆసుపత్రి డాక్టర్ షాలిని తన సిబ్బందితో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగుల నరేందర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగుల నరేందర్ మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసేందుకు సామాజికవేత్త నరేందర్‌బాబు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా షాలిని ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బంది సైతం వైద్య శిభిరంలో పాల్గొని ప్రజలకు ఉచిత సేవలు అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలను స్వచ్ఛందంగా నిర్వహించడం వల్ల ప్రజలు ఈ సేవలను ఉచితంగా వినియోగించుకోవడానికి చక్కటి అవకాశంగా ఉంటుందన్నారు. అనంతరం డాక్టర్ షాలిని మాట్లాడుతూ.. అత్యాధునిక నూతన పరికరాలు తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. తీవ్రమైన కంటి సమస్యతో బాధపడేవారు ఒకసారి ఆసుపత్రిని సందర్శించాలన్నారు. హైదర్‌షాకోట్ థైరోకేర్ డయాగ్నోస్టిక్ సెంటర్ సిబ్బంది ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో సుమారు 60 మంది ఈ సేవలను వినియోగించుకున్నట్లు నిర్వాహకుడు నరేందర్‌బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రమణారావు, రామలింగం, మల్లికార్జున్, మోహన్, వంశీ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# పోతుగంటి ఆంజనేయులుకు జడ్పిటీసీ ఆర్థిక సాయం



తలకొండపల్లి, మేజర్ న్యూస్ (మార్చి 30) : మండల కేంద్రానికి చెందిన పోతుగంటి ఆంజనేయులు ప్రమాదవశాత్తు కిందపడి కాలుకి తీవ్రగాయం కావడం జరిగింది. అంజనేయులు ప్రమాద విషయాన్ని తెలుసుకున్న మిషన్ భగీరత మజీ వైస్ చైర్మెన్, తలకొండపల్లి జడ్పిటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తక్షణ సాయంగా 10వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. తన కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటారని వెంకటేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలితా జోతయ్య, సింగల్ డైరెక్టర్ కటీకల శేఖర్ యాదవ్, మార్కెట్ కమిటీ మజీ డైరెక్టర్ సుఖం శేఖర్, మల్లేష్ యాదవ్, మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పట్టణ మౌలిక వసతుల ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన చల్ల నరసింహ్మా రెడ్డికి అభినందనల వెల్లువ



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 30): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహ్మా రెడ్డి రాష్ట్ర పట్టణ మౌలిక వసతుల ఆర్థిక అభివృఎద్ధి సంస్థ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా శనివారం రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, నరసింహ్మా రెడ్డిని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అందేకార్ బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నీటి వ్యాపారులపై రెవెన్యూ కొరఢా



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 30) : అక్రమంగా నీటి వ్యాపారం చేస్తున్న వ్యాపారాలపై రెవెన్యూ కొరఢా ఝుళిపించారు. ఏళ్ల తరబడి అక్రమ నీటి వ్యాపారాలు చేస్తున్నవారిని అధికారులు గుర్తించి శనివారం ట్యాంకర్‌లను కూల్చివేశారు. పెరిగిన వేసవి నేపథ్యంలో రోజురోజుకూ స్థానికంగా మంచినీటి కొరత పెరిగిపోయింది. ప్రధానంగా ఖానాపూర్, వట్టినాగులపల్లి గ్రామాల్లో వందలకొద్దీ ట్యాంకర్‌లను తరలిస్తుండడంతో ఆ ప్రాంతాల్లో నీటిఎద్దడి వేదిస్తుంది. విషయాన్ని గండిపేట్ తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి రావడంతో శనివారం చర్యలు చేపట్టారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేష్ విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో నీటి సరఫరా చేస్తున్న 25 బోర్ బావులను, నీటి నిల్వ సంపులను జేసీబీలతో కూల్చివేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. నీటి ఎద్దడి నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా బోర్ బావులను, నీటి నిల్వ సంపులను కూల్చివేయడం జరిగిందన్నారు. అనుమతులు లేకుండా, అక్రమ నీటి వ్యాపారాలు చేసేవారిపై కఠినంగా వ్యవహరించడమేకాకుండా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హెచ్చరించారు.

# మృతుని కుటుంబానికి జడ్పిటీసి సహకారం





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 30) : మండల పరిదిలోని చంద్రధన గ్రామానికి చెందిన మైసగళ్ళ చంద్రయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. చద్రయ్య మృతి విషయం స్థానిక నాయకుల ద్వార తెలుసుకొన్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్, తలకొండపల్లి జడ్పిటీసి, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ బాదిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు మృతుని దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన ట్రస్టు ద్వార 3వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బేగరి రాములు, కటికల శేఖర్‌యాదవ్, యాదవ సంఘం అధ్యాక్షులు నిదురం యాదయ్య, శ్యామ్‌సుందర్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, నర్సింహ్మా, గణేష్‌యాదవ్, జగన్, శేఖర్, పోచయ్య, కృష్ణ, చెన్నయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గోన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 30) : మండల పరిదిలోని చంద్రధన గ్రామానికి చెందిన మైసగళ్ళ చంద్రయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. బాదిత కుటుంబ సభ్యులను శనివారం పరమర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి 3వే రూపాయలు, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి 2వేల రూపాయలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకుల తరపున 5వేల రూపాయలఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి రాములు, కాంగ్రెస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, భక్కి రఘు, సిమ్మారెడ్డి, పెంటారెడ్డి, మధు, వెంకట్‌రెడ్డి, జంగయ్య, సాకలి అంజయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గోన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా గ్రామాల్లో రిపేర్‌లో ఉన్న బోర్‌వెల్స్, చేతిపంపులకు మరమ్మత్తులు చేయించాలి

**● టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి30)ః జిల్లాలోని అన్ని గ్రామాలకు మంచినీటి సమస్య లేకుండా, బోర్ వెల్స్, చేతి పంపు ల పనితీరు ను పరిశీలించి, పనిచేయని వాటికీ మరమ్మత్తులు చేయించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు బోరేవెల్స్, చేతిపంపులను మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. బోర్ వెల్స్, చేతి పంపులు పనిచేయనట్లయితే మరమ్మత్తుల పనులు పూర్తి చేసి వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలకు త్రాగునీరు అందించడంలో అలసత్వం వహించిన, నిర్దేశించిన గడువులోపు మరమ్మతులు చేపట్టని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మిషన్ భగీరథ నీరు అనివార్య కారణాలవల్ల నిలిచిపోయినట్లయితే ప్రత్యామ్నాయంగా త్రాగు నీటిని అందించేందుకు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని అన్నారు. మిషన్ భగీరథ, పంచాయత్ రాజ్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎన్ని రిపేర్ పనులు పూర్తి చేశారు, ఇంకా చేయాల్సినవి ఎన్ని, ఇప్పటికే మంజూరైన పనులన్నింటినీ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా, చెన్నైలోని మెస్సర్స్ కెరీర్ ట్రీ హెచ్.ఆర్. సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ( హైదరాబాద్‌లోని యు.ఎస్.పి ఇండియా సహకారంతో) పి.హెచ్.సీకు యు.పి.హెచ్.సీలు, బస్తీ దవాఖానా లలో వినియోగం కోసం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖకు, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య సమక్షంలో, ఆటో క్లేవ్‌లు, బయోకెమిస్ట్రీ ఎనలైజర్‌లు, సెల్ కౌంటర్ మెషీన్‌లు, బి.పి మెషిన్, స్ట్రెచర్‌లు,ఈ.సి.జి మెషీన్‌లు, మంచాలు, ఎక్స్‌రే వ్యూ బాక్స్‌లు, నెబ్యులైజర్‌లు, బరువు యంత్రా లు వంటి వైద్య పరికరాలను విరాళంగా అందిస్తున్న దృశ్యం....
మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి,30):

# కారు దిగి కమలం గూటికి నాగారం

**బీఆర్ఎస్‌కి బైబై ఈటల సమక్షంలో కమలంలో**

**నాగారం మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి చేరిక**

కీసర, మేజర్ న్యూస్:ఉమ్మడి కీసర మండలంలో బలమైన ప్రజాదరణ కల్గిన నాయకులు ఒక్కొక్కరుగా కారు దిగుతున్నారు. నిన్నమొన్నటివరకు మేడ్చల్ నియోజకవర్గ స్థాయిలో గులాబీ పార్టీలో కీలక నాయకుడిగా ఎదిగిన నేతలు ఆ పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. అందులో ప్రధాన నేత అందరి చేత ముద్దుగా నాగారం కేసీఆర్ గా పిలుచుకునే ఆయన కూడా గులాబీ పార్టీకి బై బై చెప్తున్నారు. 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గెలుపులో ప్రధాన భూమిక పోషించిన నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి గత కొంత కాలంగా గులాబీ పార్టీ వ్యవహార తీరుపై అసహణంగానే ఉంటున్నారు. మంత్రిగా ఉన్న మల్లారెడ్డి పార్టీ బలోపేతం విషయంలో కానీ మున్సిపల్ అభివృద్ధిపై కానీ కనీసం పార్టీ క్యాడర్ సమన్వయం లో కూడా సహకారం అందించలేదని చంద్రా రెడ్డి తన ఆవేదనను అనేక సందర్భాల్లో వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇంకా గులాబీ గూటిలో ఉంటే నాగారం మున్సిపల్‌లో తమ రాజకీయ భవిషత్ అందకారమే అని గుర్తించిన చంద్రా రెడ్డి తన రాజకీయ ప్రయాణం కమలం వైపు అంటూ నిర్ణయించుకున్నా



రు. రోజురోజుకు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలో బలమైన శక్తిగా ఎదుగుతున్న బిజెపి కండువా కప్పుకునేందుకు సిద్ధం అవుతున్నారు. దానికి ముహూర్తం కూడా ఫిక్స్ చేసుకున్నారు. 40ఏండ్ల రాజకీయ ప్రయాణంలో ప్రజల చేత ప్రజా నాయకుడిగా పేరుగాంచిన నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో నేడు ఆదివారం ఉదయం 11గం. లకు నాగారం మారుతి గార్డెన్స్ లో కమలం తీర్థం పుచ్చుకొనున్నారు. ఓ మహకార్యంగా జరుగుతున్న ఈ చేరికల కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ తో పాటు పలువురు కౌన్సిలర్లు, యువత, మహిళలు ప్రజాప్రతినిధులు సుమారుగా మూడు వేల మంది వరకు బీఆర్ఎస్ కి బై బై చెప్పి కమలం పార్టీలోకి వెళ్తున్నారు. చైర్మన్ చంద్రా రెడ్డి తో నాగారం, రాంపల్లి తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో వికసించిన గులాబీ ఆయన పార్టీ మారుతుండటంతో కాస్త వాడిపోయేటట్లే కనిపిస్తుంది.

## భవనం పైనుంచి పడి మూడేళ్ల చిన్నారి మృతి

**ఆడుకుంటూ మొదటి అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కింద పడిన పాప**

కీసర,మేజర్ న్యూస్(మార్చి,30) : ఆడుకుంటూ మొదటి అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కింద పడిన పాప ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నాగారం మున్సిపాలిటీలోని ఈస్ట్ గాంధీ నగర్ కు చెందిన ఆర్. సాయి కుమార్ భార్య కనకదుర్గ ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సాయి కుమార్, కనకదుర్గలకు ఇద్దరు పిల్లలు. ఈ నెల 28న దంపతుల 3 సంవత్సరాల కుమార్తె తోషికా భవ్య మొదటి అంతస్తు నుండి ప్రమాదవశాత్తు కింద పడింది. తలకు, చెవికి గాయాలు కావడంతో తీవ్రంగా రక్తస్రావం కాగా.. సమీపంలోని జనని ఆసుపత్రి తీసుకెళ్లగా డాక్టర్ల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి కుటుంబసభ్యులు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ.. శుక్రవారం తుదిశ్వాస విడిచింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన చిన్నారి.(ఫైల్ ఫోటో)

## అంగరంగ వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 30):ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని బొక్కోని గుడాలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవానికి వేలాదిగా భక్తులు తరలిరావడంతో శనివారం బొక్కోని గుడా ప్రత్యేక జాతరను తలపించింది. ప్రతిష్ట అనంతరం దేవాలయ ప్రాంగణం లో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాంతి కల్యాణం నిర్వహించారు. చుట్టుపక్కల మున్సిపాలిటీ, మండలాలు గ్రామాల నుండి సమీపంలో కాలనీల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని స్వామి తీర్థ ప్రసాదం స్వీకరించి స్వామి కృపకు పాత్రులయ్యారుఆలయ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇన్ చార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మేడ్చల్ బిజెపి అధ్యక్షుడు విక్రం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## అక్షర ఫీజు పెంపుపై తల్లిదండ్రుల నిరసన



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 30): ఇష్టానుసారంగా ఫీజులు పెంచడమే కాకుండా చెప్పినట్టు కట్టండి లేదంటే టీసీలు తీసుకొని వెళ్ళండి అంటూ పిల్లల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్న అక్షర ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు శనివారం విద్యార్థి సంఘాల నాయకులు, తల్లిదండ్రులు పాఠశాల ముందు ఆందోళన చేశారు. ఘట్కేసర్ మండలం చౌదరిగూడ పరిధిలోని అక్షర ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం ఒక్క సంవత్సరమే 20 వేల వరకు ఫీజు పెంచి కట్టాలని, అంతే కాకుండా ప్రతి సంవత్సరం యూనిఫారం తీసుకుంటే బుక్స్ తీసుకోవాలని తిర కాసు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇదేమిటని ప్రశ్నిస్తే టీసి తీసుకొని వెళ్ళండి అని పాఠశాల యాజమాన్యం సమాధానం చెపుతుందని తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. అధికారులుదీనికి స్పందించి పాఠశాల యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం పిల్లలకుఅడ్మిషన్ తీసుకున్నప్పుడు మూడు సంవత్సరాల వరకుఎలాంటి ఫీజులు పెంచబోమని హామి ఇవ్వడం జరిగిందనిపేర్కొన్నారు. దీనితో పాటు ఫీజులు చెల్లించడంలో రెండుమూడు రోజులు ఆలస్యం అయితే ఫైన్ కట్టాలని, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఫీజులదోపిడి పాల్పడుతున్న యాజమాన్యం దిగివచ్చి తమకు న్యాయం చేసే వరకు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధన మేరకే ఫీజులను పెంచిన ట్లు ప్రిన్సిపల్ స్వప్న ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అన్వర్,విద్యార్థుల తల్లిదండ్రులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల రిమాండ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 30)ః పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఘటణలో ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డితో పాటు మరో నలుగురు బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకుని రిమాండ్ కి తరలించిన సంఘటణ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం హోలీ పండుగ సందర్భంగా చెంగిచెర్ల పిట్టల బస్తీలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడ్డ భాధితులను పరామర్శించడానికి వచ్చిన బండి సంజయ్ పలువురు నాయకులను పోలీసులు అడ్డుకున్న వినకుండా భ్యారికేడ్లను తోసుకుంటూ ముందుకు వెల్లారు ఈ ఘఠణలో పోలీసులకు, భాజపా నేతలకు మధ్య జరిగిన తోపులాటలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించి, గాయపరిచారని నాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి మేడిపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు ధర్యాప్తులో భాగంగా శనివారం ఘటికేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డితో పాటు మరో నలుగురు నాయకులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు పోలీసులు తెల్లిపారు.

## పేద కుటుంబంకు ఆర్థిక జె.ఎస్.ఆర్ సహాయం



కీసర,మేజర్ న్యూస్: కీసరో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన చిలుక గట్టయ్య కుటుంబంకు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జలాల్ పురం సుధాకర్ రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. పేద కుటుంబంకు చెందిన చిలుక ఘటయ్య ఆర్థికంగా ఆ కుటుంబం చాలా ఇబ్బందుల్లో ఉంది. ఇది గమనించిన జెఎస్ఆర్ ఆ కుటుంబంను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

# బీసీ ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ని భారీ మెజార్టితో గెలిపించాలి

**● చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం అందరూ కృషి చేయాలి ● తాండూరు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి సభితా ఇంద్రా రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సభితా ఇంద్రారెడ్డి

తాండూరు మేజర్‌న్యూస్ (మార్చి 30)ః బీసీ ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ని భారీ మెజార్టితో గెలిపించాలని మాజీ మంత్రి సభితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారంపెద్దేముల్ మండల పరిధిలోని కంద నెల్లి గ్రామంలోని జి.పి.ఆర్ గా ర్డెన్‌లో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా హాజరైన ఆమె మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ మెంట్ అభ్యర్థి బిసి ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాని, రాష్ట్రంలో కాంగ్రెస్ వొచ్చే కరెంటు పాయె, రైతు బందు రాకపాయె, ఒక్కటంటే ఒక్క పథకం కుడా అమలు చేయలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధినేతని ఇబ్బందుల్లో పెట్టి బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలని చూస్తున్నారని తెలిపారు. కావున కార్యకర్తలు సైనికుల్లా పనిచేసిపార్టీ ని ముందుకు తీసుకొని పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, పర్యాద కృష్ణ మూర్తి, దీపా నర్సిములు, విజయ లక్ష్మి, జడ్పీటీసీ మంజుల, వీణా శ్రీనివాస్, నాయ్యుమ్ ఆపు, కోహిర్ శ్రీనివాస్, సాయిపూర్ నర్సిములు, రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి, మాధవ రెడ్డి, మహేందర్, రాంలింగా రెడ్డి, గోపాల్, దన్ షింగ్, వీరప్ప, జనార్దన్ రెడ్డి, రమేష్ రుక్మా పూర్, శకుంతల, రాజు గౌడ్ వివిధ గ్రామాల కర్తలు పాల్గొన్నారు.



# సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మిత్రకృష్ణ



సీఎంను కలిసిన మిత్ర కృష్ణ

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 30) : కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తారని బీఆర్ఎస్ పార్టీ జియాగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్, ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ అన్నారు. శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరిన మిత్రకృష్ణకు సీఎం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లోనూ రాష్ట్రంలో సత్తాచాటుతుందన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాట్లను పూర్తి చేయాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 29)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని ప్రభుత్వ ప్రతి అమ్మ ఆదర్శ పాఠశాలలలో కనీస మౌలిక వసతుల ఏర్పాట్లను అమ్మ ఆదర్శ కమిటీ లచే పూర్తి చేయించాలని ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ,పంచాయతీ రాజ్ ఈ ఈ ,ఆర్ అండ్ బీ ఈ ఈ,ఎం ఏ యుడి,ఆర్ డబ్ల్యు ఎస్,ఈడబ్ల్యు ఐడిసి అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ?. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మేజర్, మైనర్ మరమ్మతులు, టాయిలెట్లలను, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణ పనులు, విద్యుత్ సౌకర్యం, పెయింటింగ్ వంటి మౌలిక వసతుల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనుల గురించి కార్యాచరణ రూపొందించుకోవాల్సిందిగా కోరారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను ఏజెన్సీలను నియమించాలన్నారు. ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులు గుర్తించాలన్నారు. మౌలిక వసతుల కల్పనతో పాఠశాలల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయ్ కుమారి, ప్రణాళిక అధికారి మోహన్ రావు, ఆర్ అండ్ బిఈఈ శ్రీనివాస్, ఈ డబ్ల్యూ ఐడిసీ, పంచాయతీ రాజ్, ఏఎం ఓ రవీంద్ర రాజ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# తుర్కయంజాలు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

## : మున్సిపల్ కమీషనర్ బి.సత్యనారాయణ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 30) : తుర్కయంజాల్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మున్సిపల్ కమీషనర్ బి. సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ వుల్లగుర్రం కీర్తన విజయానంద్ రెడ్డి తో కలిసి ఎ.వి నగర్,వింటేజ్ హోమ్స్, ఆదిత్య నగర్ కాలనీ, టీచర్ గిల్డ్ కాలనీ, కుర్మల్ గూడలో ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో గల అన్ని వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పర్యావరణ పరిశుభ్రతకు పాటుపడతామని అన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించ కుండా ప్రతి ఒక్కరు జూట్ బ్యాగులను ఉపయోగించాలని అన్నారు. మున్సిపల్ పరిధిలో ఇంటింటికి చెత్త సేకరించే ఆటోలోనే తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు గా ఇవ్వాలని, ప్రజలు ఎవ్వరు కూడ చెత్తను బహిరంగ ప్రదేశాలో వేయకూడదన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో రోడ్డుకు ఇరువైపులా పొదలను తొలగించుట,గుంతలను పూడ్చుట, రోడ్లను చదును చేయుట ప్లాస్టిక్ సేకరణ,రోడ్లను శుభ్ర పరుచుట, కాలనీలల్లో దోమల నివారణకు పాగింగ్ చేయుట,దోమ లార్వ ను నియంత్రించే రసాయనలను పిచికారి చేయుట వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఇ.ఇ హరీష్, నాగేష్,తదితరులు పాల్గొన్నారు.

# బాలుడిని కిడ్నాప్ చేసి హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు

## వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 30): బాలుడిని కిడ్నాప్ చేసి హత్య చేసిన సంఘటనలో నిందితుడికి వికారాబాద్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జీవిత ఖైదు శిక్ష విధించినట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి శనివారం తెలిపారు. 2022 అక్టోబరు 29న కొడంగల్ మున్సిపల్ పరిధిలోని మిట్టిబౌలి ప్రాంతానికి చెందిన అఫ్రోజ్‌ఖాన్ కుమారుడు రజాఖాన్ (11) కనిపించడం లేదని కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పట్లో ఎస్ఐ రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ కేసులో పోలీసు అధికారుల దర్యాప్తులో అదే కాలనీకి చెందిన వెంకటప్ప కుమారుడు సపాయి అజయ్ బాలుడిని కిడ్నాప్‌తో హత్య చేసి సూట్‌కేసులో పెట్టి ముళ్ల పొదల్లో పడేసినట్లు తెలిసిందన్నారు. ఈ సంఘటనపై డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, పోలీసు అధికారులతో కలిసి పరిశీలించి ఎట్టి పరిస్థితుల్లో నిందితుడు తప్పించుకోకుండా కచ్చితంగా శిక్ష పడేవిధంగా పోలీసు అధికారులకు సలహాలు, సూచనలతో దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. దర్యాప్తు అనంతనం కేసుకు సంబంధించిన వివరాలను పోలీసులు అధికారులు వికారాబాద్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టులో సమర్పించగా వాదోపవాదాలు విన్న తర్వాత వికారాబాద్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్ శనివారం నిందితుడికి జీవిత ఖైదు విధించడం జరిగిందన్నారు. బాలుడి కిడ్నాప్, హత్య సంఘటనలో నిందితుడికి శిక్షపడే విధంగా పీపీలు నారాయణగౌడ్, రవికుమార్, 1వ ఐవో అప్పటి కొడంగల్ ఎస్ఐ రవి, 2వ ఐవో ఇన్‌స్పెక్టర్ శంకర్, ప్రస్తుత సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి, కోర్టు లైజానింగ్ అధికారి వీరన్న, కోర్టు డ్యూటీ అధికారులు శేఖర్, సురేశ్‌గౌడ్ పని చేయడం జరిగిందని తెలిపారు. నిందితుడికి శిక్ష పడే విధంగా పని చేసిన అధికారులకు జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.

# ఏసీబీకి పట్టుబడిన మీర్పేట్ ఎస్ఐ బొడ్డుపల్లి సైదులు



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 30): మీర్పేట్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహి స్తున్న సబ్ ఇన్స్పెక్టర్ బొడ్డుపల్లి సైదులును ఏసీబీ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకు న్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోనీ మీర్పేట్ పోలీస్ స్టేషన్లో శనివారం మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాలకు రాచకొండ పోలీస్ స్టేషన్ కమిషనరేట్ పరిధిలోని మీర్పేట్‌లో ఏసీబీ రంగారెడ్డి బృందం దాడులు నిర్వహి ంచారు. బిఎంసిలోని గుర్రంగూడకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే మా దాని సుభాష్ అనే వ్యక్తి నుండి ఎస్సై సైదులు పదివేల రూపాయల లంచం తీసుకుంటుం డగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనంతరం బొడ్డుపల్లి సైదులును అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో ఫస్ట్ క్లాస్ అడిషనల్ జడ్జి కోర్టు ముందు ప్రవేశపెట్టినట్టుగా ఏసీబీ అధికారులు తెలిపారు.

# కుల్కచర్లలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వీధి నాటక ప్రదర్శన



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 30)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని స్నేహ కల భజన మండలి ఆధ్వర్యంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటకం ప్రదర్శన శుక్రవారంతో రెండో రోజుకు చేరుతుంది. పాత్రధారులు వీరబ్రహ్మేంద్ర స్వామి యొక్క జీవిత చరిత్రను కళ్ళకు కట్టినట్లుగా తమ గానంతో మంత్రముగ్ధులను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించడం జరిగింది.



# మేడ్చల్ మండలంలో జోరుగా ఐపీఎల్ బెట్టింగ్లు

● యువతే టార్గెట్ ● విచ్చలవిడిగా యాప్స్ ● బెట్టింగ్ జరిగేదిలా ● విచ్చలవిడిగా గ్రామీణ ప్రాంతాల్లో బెట్టింగ్ ● కట్టడి చేయకుంటే కష్టమే ● క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు ● అద్దాని సత్యనారాయణ, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్

ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ మేడ్చల్ మండలంలో జోరుగా సాగుతోంది. గతంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారే ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్లు చేస్తుండేవారు. ప్రస్తుతం చేతిలో స్మార్ట్ ఫోన్ ఉన్న చాలా మంది బెట్టింగ్ కు సై అంటున్నారు. గంజాయి, ఇతర చెడు వ్యసనాలకు బానిసలైన పలువురు యువకులు అవసరమైన డబ్బు కోసం ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడుతూ వేలు, లక్షలు పోగొట్టుకోవడమే కాకుండా అప్పుల పాలవుతున్నారు. వారి నిర్వాకానికి పరువు బజారునపడుతుందనే భయంతో కొంత మంది తల్లిదండ్రులు పిల్లలు చేసిన అప్పులు తీర్చలేక నరకం అనుభవిస్తున్నారు. ఈ క్రికెట్ బెట్టింగ్ మేడ్చల్ మండలంలో ఇటీవల కాలంలో పెరిగిపోయాయి.



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 30) :
మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగులు జోరుగా నడుస్తున్నాయి. ముఖ్యంగా మేడ్చల్ పట్టణంలోని ప్రధాన నిలయాలైన ప్రధాన చౌరస్తాలు, టీ కొట్లు, పాన్ షాపులు, ఫైనాన్స్ షాపులు, ప్లాట్ల లే అవుట్లలో ప్రస్తుతం ఐపీఎల్ బెట్టింగ్ కు అడ్డాగా మారాయి. మ్యాచ్, బంతిగాల్లోకి లేచిన సమయం, బ్యాట్మెన్ చేసే పరుగులు, ఎవరు గెలుస్తారనే దానిపై సెకన్లవ్యవధిలో పందెం కాస్తున్నారు. గెలుపొందిన వారి బ్యాంకు ఖాతాల్లో గూగుల్ పే, ఫోన్ పేల ద్వారా డబ్బు జమ చేస్తున్నారు. రూ.వెయ్యి నుంచి రూ.10 వేలతో పాటు రూ. లక్ష వరకు క్రికెట్ బెట్టింగ్లు నడుస్తున్నాయి.

**యువతే టార్గెట్...:**

క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే నిర్వాహకులు ముఖ్యంగా యువతను టార్గెట్



చేస్తున్నారు. ఇంటర్, డిగ్రీ, బీటెక్ ఇలా ఉన్నత విద్య అభ్యసిస్తున్న చాలా మంది ఫోన్ నంబర్లకు కాల్ చేసి బెట్టింగ్ వేస్తావా అని అడగడం విశేషం. ఇదే అదునుగా ఈజీ మనీ ఎలా సంపాదించాలో మెసేజ్ల ద్వారా మోటివేట్ చేస్తూ మెల్లిగా వారి నుంచి వి వ ం ా ల న ం తీసుకుంటున్నారు. రూ. వెయ్యి రూ.రెండు వేలతో మొదలైన బెట్టింగ్ ఒకటికి రెండు రెట్లు డబ్బులు రావడంతో.. ఇంకా ఎక్కువ వస్తాయనే ఆశతో చాలా మంది అధిక మొత్తంలో బెట్టింగ్ లో డబ్బులు పెట్టి అప్పుల పాలవుతున్నారు. ఇప్పటి వరకు చాలా మంది నష్టపోయిన వారే ఉన్నారు. రూ.5 రూ.10 వడ్డీ లెక్కన అప్పులు చేసేందుకు సైతం వెనకాడడం లేదు.



ఆన్లైన్ గేమ్ ఆప్

**విచ్చలవిడిగా యాప్స్...:**

జాతీయ, ఇంటర్నేషనల్ యాప్స్ తో పాటు బెట్టింగ్ నిర్వాహకులు అందుబాటులో ఉండడం ఈ బెట్టింగ్ యథేచ్ఛగా సాగుతోంది. అధికారిక యాప్స్ పూర్తి వివరాలను, ఫోన్ నంబర్లను తీసుకుని.. లోకల్గా బెట్టింగ్ చేసే సదరు ఏజెంటు ఫోన్ పే, గూగుల్ పే నంబర్ పంపిస్తారు. బెట్టింగ్లో పాల్గొనే వారు ఈ నంబర్లకు డబ్బు పంపించిన వెంటనే బుకీ వాలెట్లో జమైపోతుంది. డబ్బు గెలుచుకున్న వారి ఖాతాల్లో మాత్రం ఒకటిన్నర రోజుల్లో జమ చేస్తున్నట్లు పలువురు బెట్టింగ్ ప్రియులు తెలుపుతున్నారు.

**బెట్టింగ్ జరిగేదిలా....:**

20-20 ఐపీఎల్ మ్యాచ్లో మొదటి ఐదు.. చివరి మూడు ఓవర్లు చాలా కీలకం. మొదటి ఐదు ఓవర్లకు రూ. వేలల్లో బెట్టింగ్ జరిగితే.. 10వ ఓవర్ పూర్తయే సరికి కొంత పెరుగుతుంది. మ్యాచ్ ఉత్కంఠను బట్టి.. 15, 16, 17 ఓవర్లలో బ్యాట్మెన్, బౌలర్, ఓవరాల్గా మ్యాచ్కు రూ.వేలు, రూ.లక్షల్లో పందెం కాస్తుంటారు. ఎక్కువగా 18, 19 ఓవర్ల సమయంలో మూడు బంతులపై బెట్టింగ్ చేస్తారు. చివరి ఓవర్ సమయంలో ప్రతి బాలు ఫోర్, సిక్స్ తో పాటు విజేత ఎవరనే దానిపై డబ్బు కుమ్మరిస్తూ ఉంటారు.

విచ్చలవిడిగా గ్రామీణ ప్రాంతాల్లో బెట్టింగ్ :

ఐపీఎల్ బెట్టింగ్ వ్యవహారం గ్రామీణ ప్రాంతాలకు కూడా పాకుతోంది. లక్షల్లో కాకుండా వందల సంఖ్యలో బెట్టింగ్లకు పాల్పడుతున్నారు. యువకులు రూ.వెయ్యి నుండి మొదలు పెడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. వారి ఆర్థిక పరిస్థితులను బట్టి బెట్టింగ్లకు పాల్పడుతున్నారు. ఐపీఎల్ మ్యాచ్లు యువకుల్లో ఎక్కువమంది చూస్తుంటారు. ఎక్కువ మంది ఒకేచోట చేరి మ్యాచ్లు చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఆ సమయంలో చిన్న చిన్న బెట్టింగ్లకు పాల్పడుతున్నారు. పట్టణానికే పరిమితమైనదనుకున్న బెట్టింగ్ జబ్బు కాస్త గ్రామీణ ప్రాంతాలకు కూడా పాకింది.

**కట్టడి చేయకుంటే కష్టమే...:**

ఐపీఎల్ బెట్టింగ్ కాస్త వ్యసనంగా మారింది. దీనిని కట్టడి చేయకుంటే మాత్రం భవిష్యత్తులో కష్టమే. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఐపీఎల్ మ్యాచ్లు కొనసాగుతున్నాయి. ఈ మ్యాచ్ల కోసం బెట్టింగ్ రాయుళ్లు ఎదురు చూస్తుంటారు. బెట్టింగ్లకు పాల్పడుతూ దండిగా సంపాదించుకునే వాళ్లు తక్కువమందే. బెట్టింగ్లతో ఆర్థికంగా నష్టపోతున్నవాళ్లు ఎక్కువ మంది ఉంటున్నారు. బెట్టింగ్ మరింతగా ముదిరిపోక ముందే దీనిని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బెట్టింగ్లకు యువత చిత్తు కాకముందే దీనిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.



### క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు : అద్దాని సత్యనారాయణ, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్




ప్రస్తుతం ఐపీఎల్ నడస్తున్నందున చాలామంది యువకులు ఈజీగా డబ్బు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నారని, అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ తెలిపారు. క్రికెట్ బెట్టింగ్‌తో ఆర్థికంగా దెబ్బతిని ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, కాబట్టి యువత వీటికి దూరంగా ఉండాలని కోరారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. వినోదం కోసం ఆడే ఆటను వినోదంగానే చూడాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే 9490617225కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# విద్యార్థినిలు మైండ్ సెట్‌ని ఎలా డెవలప్ చేసుకోవాలి

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 30) : చదువుకునే విద్యార్థులు ఎల్లప్పుడూ మైండ్ సెట్ ని డెవలప్ చేస్తుండాలని బెటర్ మైండ్ హార్ట్ ఫుల్ నెస్ మహిళా ట్రైనర్ కళాశాలకు విచ్చేసిన బాబు చిల్డ్రన్ మనోజ్. విద్యార్థులు ప్రత్యేక





ప్రశాంతమైన వాతావరణంలో ఒత్తిడి లేకుండా ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ అన్నాను. శనివారం షామీర్పేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థుల మైండ్ సెట్ విషయమై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరాలంటే చదువుతోపాటు ఉత్సాహంగా ఆటపాటలను పాల్గొనాలని తెలిపారు. విద్యార్థులను ఎంకరేజ్ చేసే విధంగా మాట్లాడమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ కేఎస్పి రావు, ప్రశాంతి, సిస్టర్స్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



యాలాల్, మేజర్‌న్యూస్ (మార్చి 30)ః దేవనూర్ గ్రామానికి చెందిన సి. వెంకటయ్య గౌడ్ మరణవార్త తెలుసుకున్న యాలాల్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి ద్వారా ఆ కుటుంబానికి భరోసా ఇచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకుల చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. పేద కుటుంబంలో మరణించిన వారి అంత్యక్రియల ఖర్చులకు 5వేల రూపాయలు అందించి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో దేవనూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపులి కాసిం,హనుమ నాయక్ వడ్ల శ్రీనివాస్ బోయిని పరమేశ్వర్,శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్ తదితరులు సానుభూతి తెలిపారు.